


## జయ సృష్టితో సృజనాత్మకత వెలికితీత

విద్యార్థుల్లో జయ సృష్టిని ప్రసాదించడం హర్షణీయం

మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మి

2

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

సోమవారం | 02 | మార్చి | 2026 | పేజీలు: 08


## ధైర్యసాహసాలకు దేశభక్తికి

# ప్రతీక శివాజీ



### స్వామివారి రథాన్ని లాగిన మంత్రి

### ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :** ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ శ్రీరాముడిని ప్రార్థించినట్లు రోడ్డు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం నల్గొండ మండల, రాములబండ గ్రామంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ..మిగతా 2లో





## ఆనందంగా ఆహ్లాదంగా

### ఓపెన్ జిమ్ ఆకస్మిక తనిఖీ

### క్రీడా సామాగ్రి కొత్తవి అమర్చాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శ్రీనివాస కాలనీ లో రూరల్ పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న పెద్ద పార్కును ఆదివారం ఉదయం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. పార్క్ లో ఓపెన్ జిమ్, పిల్లల ఆట పరికరాలు విరిగి పోయి నిర్లక్ష్యంకు ..మిగతా 2లో



## 42 శాతం న్యాయసమ్మతం

### బిసి రిజర్వేషన్లతోనే బీసీలకు సముచిత స్థానం


### ప్రొఫెసర్ కోదండరాం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 42 శాతం బీసీ రిజర్వేషన్ అనేది న్యాయమైన డిమాండ్ అని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని ఖమ్మం నగరంలోని స్థానిక టీటీడీసీ భవన్లో జరిగిన బీసీ సదస్సుకు తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరాం ..మిగతా 2లో

## ఇచ్చిన మాట నెరవేర్చిన బండి

### ఏకగ్రీవ పంచాయతీలకు రూ.10 లక్షల నజరానా

### పంచాయతీలకు నిధుల జారీ ఉత్తర్వులు



**కరీంనగర్, అక్షిత బ్యూరో :** బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గత పంచాయతీ ..మిగతా 2లో

# జయ సృష్టితో సృజనాత్మకత వెలికితీత

## విద్యార్థుల్లో జయ సృష్టిని ప్రసాదించడం హర్షణీయం

### మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికితీసేలా సైన్స్ ఫెయిర్ ప్రదర్శనశాలలు ఎంతో ఉపయోగపడుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జయ సృష్టి 2026 పేరుతో జయ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనశాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు భౌతిక, రసాయన, జీవ,సాంఘీక శాస్త్రాల్లోని తమ పాఠ్య పుస్తకాల్లోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో ప్రదర్శించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు మెడికల్ క్యాంపు నిర్వహించగా వారి తల్లితండ్రులు వారి వద్దే పరీక్షలు చేయించుకొని మురిసి పోయారు.ఈ ప్రదర్శన శాలలో సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు,డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్, పీఎస్ఎల్వి - 33,37 నమూనాలు, నానో ట్యూబ్, సోలార్ ఎనర్జీ,యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లైయర్స్,ఫుడ్ కోర్ట్ తదితర ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యసాహసాలకు దేశభక్తికి ప్రతీక శివాజీ



**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై గ్రామస్తులతో కలిసి స్వామివారి రథాన్ని స్వయంగా లాగి ప్రారంభించారు.

గ్రామంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తుల సందడి మధ్య భక్తిశ్రద్ధలతో కొనసాగాయి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్తులంతా ఏకమై ప్రతీ ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సత్సంబంధాలను పెంపొందిస్తాయని తెలిపారు.

అనంతరం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలకు, దేశభక్తికి ప్రతీక అని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి తెలిపారు.జూన్ నాటికి శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,నల్గొండ తహసిల్దార్ పరుశు రాం నల్గొండ మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, స్థానిక సర్పంచ్ చామకూరి శంకర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 42 శాతం న్యాయసమ్మతం

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ ఎక్కువ జనాభా కలిగి వెనుకబడిన బీసీ వర్గాలకు రిజర్వేషన్ కల్పించడం ద్వారా వారు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందటానికి బీసీ రిజర్వేషన్ అనేది దోహదపడుతుందని భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయారని ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులకు ఇచ్చిందని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ను 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశ అనంతరం భూదాన్ భూమిని పరిశీలించారు. భూదాన్ భూమిలో ఇల్లు కూల్చివేసిన బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సుప్రీంకోర్టు గైడ్లెన్స్ ప్రకారం ప్రతి వ్యక్తికి సొంత ఇల్లు అనేది స్వేచ్ఛ హక్కు అని ఆ హక్కును హరించే అధికారం ఎవరికి లేదని ప్రభుత్వ అధికారులు భూదాన్ బాధితులకు సమాచారం లేకుండా అకస్మాత్తుగా ఖాళీ చేయించడం అనేది సరైనది కాదని భూదాన్ బాధితుల సమస్యలపై



త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి చర్చిస్తానని భూదాన్ బాధితులకు హామీ ఇచ్చారు.భూధాన్ సమస్యపై కలసి వచ్చే శక్తులను బాధితులను కలుపుకొని జిల్లా పార్టీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఆ కమిటీ భూధాన్ సమస్యపై విధి విధానాలను సేకరించిన తర్వాత అందరూ కలిసి ముఖ్యమంత్రికి కలిసి మెమొరండం ఇద్దామని ఆ కమిటీ బాధ్యతలను జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి ముందుండి ఈ సమస్యపై పోరాడి భూదాన్ బాధితులకు అండగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ టీఎన్జీవో జిల్లా మాజీ అధ్యక్షులు కూరపాటి రంగరాజు తెలంగాణ జన సమితి పార్టీ సీనియర్ నాయకులు నూనె భాస్కరరావు ఫీట్ల స్వర్ణకుమార్ షేక్ మహబూబ్ పాషా సామాజిక ఉద్యమం నేత స్పర్శ భాస్కర్ చిత్రా రవి కళాకారులు గాయకులు షేక్ ఫకృద్దీన్ పమ్మి రవి అడ్వకేట్ నజీమా లోడంగి సత్యనారాయణ నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు జగదీష్ దేవల్ల నాగేశ్వరరావు బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా సంతోష్ ఉల్లంగి పద్మ లక్ష్మణాచారి జానీ బేగం పోలూరి రాము బీసీ సంఘాల నాయకులు వివిధ పార్టీల బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన బండి

**మొదటి పేజీ తరువాయి...**

ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థులను సర్పంచులుగా ఎన్నుకున్న గన్నేరువరం మండలంలోని పీచుపల్లి, కోహెడ మండంలోని విజయనగర్ కాలనీ గ్రామ పంచాయతీలకు తన ఎంపీ లాడ్స్ నిధుల నుండి రూ.10 లక్షల చొప్పున ప్రోత్సహక నిధులు విడుదల చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామస్థుల సమక్షంలో ఆయా నిధుల సర్క్యులర్ కాపీలను గ్రామ సర్పంచులకు అందజేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రామాల అభివృద్ధి కోసం కేంద్రం నుండి మరిన్ని నిధులు తీసుకొస్తానని తెలిపారు. కొందరు బండి సంజయ్ ఏం తెచ్చారంటూ విమర్శలు చేస్తున్నారని, వాటిని నేను పట్టించుకోవలసిన అవసరం లేదని, గ్రామాలను అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. గ్రామాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, ఇందుకోసం అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తామని ఆయన పునరుద్ఘాటించారు. అనంతరం పీచుపల్లికి విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ సామ రాజిరెడ్డి, బీజేపీ స్థానిక నేతలకు తన ఎంపీ లాడ్స్ నుండి రూ.10 లక్షల ప్రోత్సాహక



నిధుల సర్క్యులర్ కాపీని అందజేయడంతోపాటు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ బలపర్చిన సర్పంచు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామ పంచాయతీలకు రూ.10 లక్షల ప్రోత్సహకాన్ని అందజేస్తానని గత పంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నేను నిలబెట్టుకున్నాని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహక నగదు అందజేస్తానని ప్రకటించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 1203 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఒక్కో పంచాయతీకి 10 లక్షల చొప్పున మొత్తం 120 కోట్ల 30 లక్షల రూపాయలు ఇవ్వాలి. కానీ ఇంతవరకు నయాపైసా అందించలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. హామీలిచ్చి మోసం చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ సర్కార్ ను మించిపోయారని,కేసీఆర్ సైతం ఆనాడు ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీకి 5 నుండి 10 లక్షలదాకా ప్రోత్సాహక నగదు అందిస్తామని హామీ ఇస్తే దాదాపు 2 వేలకు పైగ గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు లేకుండా ఏకగ్రీవం కాగా చిల్లిగవ్వ ఇయ్యలేదని ఆయన ఆరోపించారు. హామీలు ఇచ్చి మరువడంలో ఈ రెండు పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు.ప్రోత్సాహక నిధులు ఎందుకు ఇవ్వడం లేదనే అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి చిల్లిగవ్వ ఇవ్వడంలేదని, మాజీ సర్పంచులు చేసిన పనులకు బిల్లులివ్వాలని కార్యాలయాల చుట్టు తిరిగి తిరిగి వేసారి ఆత్మహత్యలు చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.బీజేపీ పోరాటాలకు, మాజీ సర్పంచుల ఆందోళనలకు తలొగ్గి వాయిదాల పద్ధతిలో పైసలిచ్చేందుకు ఈ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు. మాజీ సర్పంచుల బిల్లులు విషయం పక్కన పెడితే గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులెవ్వని .. కేంద్రం ఇప్పటి వరకు పంచాయతీల అభివృద్ధి కోసం దశల వారీగా దాదాపు వెయ్యి కోట్లకుపైగా నిధులు మంజూరు చేయగా, ఆ నిధులతో అంతో ఇంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వీరికి గ్రామ స్వరాజ్యం....గాంధీ ఆశయాల గురించి మాట్లాడేది హక్కు లేదని ఆ ప్రకటనలో విమర్శించారు.

# ఆనందంగా ఆహ్లాదంగా

**మొదటి పేజీ తరువాయి...**

గురికావడం దిన పత్రికలో రావడం పట్ల అధికారయంత్రాంగం స్పందించారు. ఇంచార్జి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పార్క్ ను సందర్శించి మున్సిపల్ అధికారులకు పార్క్ ను పరిశుభ్రంగా సందర్శకులకు ఆహ్లాద పరిచేలా చర్యలు తీసుకోవాలని, ఓపెన్ జిమ్, పిల్లల ఆట, క్రీడా పరికరాలు వెంటనే విరిగిన వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు.



# కరుణగిరి ఉత్సవాల సందర్భంగా బహిరంగ మహా ప్రదర్శన

## ఏసుప్రభు తిరు స్వరూప వాహన యాత్ర



**ఖమ్మం,అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో కరుణగిరి పుణ్యక్షేత్రంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.నిన్న బహిరంగ మహా ప్రదర్శన నిర్వహించారు యాత్ర ఏర్పాటులను పర్యవేక్షించిన ఖమ్మం సెయింట్ జోసెఫ్ విచారణ గురువులు తలపనేని అంతోని జాన్ మజ్జుకొని విచారణ గురువులు గురుముచ్చు సురేష్ లు. మార్చి 2న కరుణగిరి ఉత్సవాల ముగింపు ఈ ముగింపు ప్రార్థన వేడుకలకు సీబీసీఐ జాతీయ అధ్యక్షులు హైదరాబాద్ అగ్ర పీఠాధిపతి కార్డినల్ పూల అంతోని హాజరవుతారని తెలిపినారు.

**కరుణగిరిలో కొనసాగిన ప్రత్యేక క్రీస్తు బోధ ప్రార్థనలు**

నేడు ప్రత్యేకంగా పూజ ప్రార్థనలు చేసిన కరుణగిరి పుణ్యక్షేత్ర నిర్మాణ అపర కృషివలుడు విశ్రాంత బిషప్ మోస్ట్ రెవరెండ్ పాల్ మైపన్.ఈ సందర్భంగా విశ్రాంత బిషప్ పాలు మైపన్ ని ప్రస్తుత బిషప్ సగిలి ప్రకాష్ స్వాగతం పలికి ఆహ్వానించి వారిని సన్మానము చేసినారు.వీరి వెంట వికారి జనరల్ తప్పేట శౌరి కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జార్నెస్ అసిస్టెంట్ ఫాదర్ అంతోని మేత్రాసన ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఐజాక్ కొమ్ము అంతోని ఫాదర్ జయరాజు తదితర పాదర్లు కమిటీ సంఘ పెద్దలు సన్మానము చేసినారు.ప్రార్థనలలో బోధించిన మాజీ బిషప్ మైపను పౌలు ఖమ్మం ఉమ్మడి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తం పుణ్యక్షేత్రముగా తీర్చి దిద్దడానికి ఎంతో కృషి చేయవలసి వచ్చినది అని అనేకమంది కులాలకు మతాలకు అతీతంగా విరాళాలు ఇచ్చి అభివృద్ధి చేశారని ఇంకా చేయవలసినది ఎంతో ఉండదని తెలిపినారు.ఇది అంత ఆ ప్రభువు దయాలని సాధ్యం అయినదని ఆయన సాక్ష్యం ఇచ్చినారు. ఏసుప్రభు కృప శాంతి సమాధానాలు ప్రతి పనికి ప్రతి ఆలోచనకు మార్గ చూపరీ అని బోధించినారు.ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లకు క్రీస్తు ప్రభువు ప్రేమ సహనము శాంతి కరుణ కటాక్షాలే పరిష్కారము అని ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధలు పాటించాలని కోరినారు.ఈరోజు




పూజ సందర్భంగా పాటలను వాయిద్యాల ను కరుణగిరి బృందం వారు ప్రదర్శించినారు.వీరితో పాటు వివిధ కమిటీలలో పనిచేసిన వారు కొమ్ము అంతోని యాంజిలో ఫాదర్ యాంజిలో ఫాదర్ ఏలియాస్ సెమినారి బ్రదర్ లు సిస్టర్ లు యానిమేటర్లు వాలంటీర్లు స్వచ్ఛందంగా ఈ యొక్క ఏర్పాట్లు కూడా పరిశీలిస్తూ ఉన్నారు.

రెండు విధాలుగా పాటలు గ్రూపు డాన్సుల వారికి బహుమతులు ప్రకటించిన వారు. తిమ్మారాపేట విచారణ వారికి ప్రథమ బహుమతి కరుణగిరి వారికి ద్వితీయ బహుమతి ఆళ్లపల్లి తృతీయ బహుమతులు లభించినాయి. విద్యాసంస్థలకు నిర్వహించిన పోటీలలో మొదటి బహుమతి మధిరకు చెందిన సెయింటు ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వారికి రెండో బహుమతి ఖమ్మం రమణ గుట్ట సెంట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం వారికి మూడో బహుమతి ఖమ్మం నాయుడుపేట బాలజ్యోతి రెమిడీల్ స్కూలు వారికి లభించినది.ఈ బహుమతులతో పాటు రేపు కోలాట పోటీలు నిర్వహించి అందరికీ ఒకే వేదిక మీద బహుమతులు ఇవ్వబడతాయి అని తెలిపినారు.అనంతరం ఖమ్మం జిల్లా వాసులు బుర్రకథ ప్రదర్శించినారు. వారికి కమిటీ సభ్యులు సన్మానము చేసినారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్:** అధికారంలోకి వస్తే మహిళలకు సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించి వారి సంక్షేమానికి పెద్ద ఎత్తున పాటు పడతామని చెప్పి హామీలు ఇచ్చి గెలిచిన రెండు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలకు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి విమర్శించారు.

ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ పిలుపు భాగంగా ఒక్కరోజు సభ్యత్వ కార్యక్రమాన్ని భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటికి ఐద్వా నాయకత్వంతో కలిసి సభ్యత్వం చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ కానుక పేరుతో కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని, మహాలక్ష్మి కింద నెలనెలకు మహిళలకు రూ.2500 ఇస్తామని, విద్యార్థినీలకు స్కూటీలు, బీడీ కార్మికులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు పింఛన్ పెంపు వంటి హామీలేవి అమలు చేయకుండా మొండి చెయ్యి చూపిస్తున్నదని అన్నారు. డ్వాక్రా గ్రూపులకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని నేటికీ ఇవ్వడం లేదని, గ్యాస్ సబ్సిడీ కూడా అందడం లేదని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా అమలు చేయలేదని కేవలం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మినహా ఏది అమలు చేయడం లేదని ఈ ఆర్టీసీ బస్సు కూడా అన్ని గ్రామాలకు రావడం లేదని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల మీద దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. నాటి మనువాద సిద్ధాంతాన్ని మళ్లీ తీసుకొచ్చి మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే ఆలోచనలను చేస్తున్నదని అన్నారు. ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, విషయము పథకాల అమలు కోసం మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల సహాయ కార్యదర్శి కొండ హైమావతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షురాలు కూకుట్ల చొక్కాకుమారి, గ్రామానికి సంబంధించిన కొండ శోభారాణి, రాంపల్లి కృష్ణవేణి, రాంపల్లి కలమ్మ, ఎడ్ల జ్యోతి, ఎడ్ల పుష్ప, ఎడ్ల సునీత, ఆకారం తులసమ్మ, బొజ్జ హేమలత, మెరుగు సుశీల, మెరుగు మహేశ్వరి, గౌటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ కలెక్టర్‌గా కుష్బూ గుప్తా బాధ్యతలు



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి :** మహబూబ్ నగర్ జిల్లా నూతన కలెక్టర్ గా కుష్బూ గుప్తా శనివారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కుష్బూ గుప్తా ను కలెక్టర్ ఛాంబర్ లో స్థానిక సంస్థల ఇంచార్జి కలెక్టర్ మధుసూదన్ నాయక్ గృహ నిర్మాణ శాఖ పి.డి.ఉపేందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్,డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్,పౌర సరఫరాల శాఖ డి.ఎం.రవి నాయక్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఏ.ఓ.సువర్ణ రాజ్, ఇస్రా నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అధికారుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం, జిల్లా అభివృద్ధికి కలసికట్టుగా పనిచేయాలని అన్నారు.

# అక్షిత రిపోర్టర్స్‌ను సత్కరించిన ఎమ్మెల్యే యెన్నం

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మహబూబ్ నగర్ సీనియర్ జర్నలిస్టులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు మహబూబ్ నగర్ ప్రెస్ క్లబ్ లో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అక్షిత బ్యూరో రామ్మోహన్, అక్షిత స్టాఫ్ రిపోర్టర్ కే సుదర్శన్, ఫోటోగ్రాఫర్ బాదం రవిలను ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి ఘనంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా నిలవాలంటే మీడియా స్వేచ్ఛ మరియు జర్నలిస్టుల భద్రత అత్యంత అవసరమని పేర్కొన్నారు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వారి జర్నలిస్టులని వారి సేవలు సమాజానికి అమూల్యమని అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల్ మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ఫెడరేషన్ అధ్యక్షులు వాకిటి అశోక్ ,బండి విజయ్ కుమార్, సుకుమార్, జర్నలిస్టులు పాల్గొన్నారు

## సీఎం కప్-2026లో ఆర్జీయూకేటీ బాసర విద్యార్థుల అద్భుత ప్రదర్శన

### బంగారు, కాంస్య పతకాలతో విశ్వవిద్యాలయానికి గర్వకారణం







**నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో :** రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2వ ఎడిషన్ సీఎం కప్--2026 క్రీడా పోటీల్లో రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ) బాసర విద్యార్థులు తమ ప్రతిభను చాటి పతకాలు సాధించి విశ్వవిద్యాలయానికి కీర్తి తెచ్చారు. చదువుతో పాటు క్రీడల్లోనూ మేటి అని నిరూపిస్తూ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు.

ఖమ్మంలో జరిగిన ఆర్చరీ (అండర్--19) విభాగంలో ఇ.2 చదువుతున్న కుమారి హన్సిక అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానం సాధించి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. మరోవైపు హైదరాబాద్‌లోని లాల్ బహాదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ (అండర్--19) పోటీల్లో పి.1 విద్యార్థిని కుమారి జాహ్నవి తృతీయ స్థానం దక్కించుకుని కాంస్య పతకం సాధించారు.

విజేతలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఈ. మురళీ దర్శన్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఫ్యాకల్టీ ఇన్‌చార్జ్ ఎం. రామకృష్ణ, అసోసియేట్ డీన్ డా. ఎస్. విటల్, పరీక్షల విభాగం అధికారులు రామరాజు, సాయి, పీడీ శ్యాంబాబు, రవికిరణ్, వసంత, స్వప్న తదితరులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పాలేరు లారీ అసోసియేషన్ ఆఫీస్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గ్రానైట్ మార్కర్స్ యూనియన్ నేతలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కోదాడ క్రాస్ రోడ్ వద్ద పాలేరు నియోజకవర్గ లారీ యూనియన్ ఆఫీస్ నగనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సభ్యులు హాజరైనారు.గౌరవ సలహాదారులు నరేంద్ర గౌరవ అధ్యక్షుడు ఉపేంద్ర ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్యదర్శిలకు యాకోబు షావలి సాయి చరణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కిషన్ మాట్లాడుతూ ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ తరపు నుంచి ఎప్పుడు సాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కర్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ పాషా వైస్ ప్రెసిడెంట్ వన్ గిరి వైస్ ప్రెసిడెంట్ భద్రం సెక్రటరీ జానీ ట్రెజరర్ సైదులు జాయింట్ సెక్రెటరీ నరసరావు మరో జాయింట్ సెక్రెటరీ హనుమంతు ఈసీ మెంబర్స్ వెంకటేష్ వడ్లకొండ శీను దిలీప్ శ్రీకాంత్ ఫయాజ్ సీతారాం చిట్టి బాబు రఘు పాల్గొన్నారు. మర్కస్ యూనియన్ సభ్యులను ఘనంగా సత్కరించారు.

# పూలు చల్లి.. గజమాలతో సత్కరించి

### ఐఎన్ టియూసి నేతకు ఘనంగా వీడ్కోలు

### కార్మికునిగా చేరి సంఘం నేతగా ఎదిగి





**సంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :** ఎదు మైలారం ఓడిఎఫ్ కర్మాగారంలో శనివారం పదవి విరమణ పొందిన ఐఎన్ టి యుసి ప్రధాన కార్యదర్శి జోగన్న గారి యాదగిరికి కార్మికులు ఘనంగా వీడ్కోలు పలికారు మధ్యాహ్నం సమయంలో గేటు నుంచి బయటికి రాగానే ఆయనపై పూలు చల్లి అభినందించారు. గత 36 సంవత్సరాలుగా యాదగిరి విధులు నిర్వహించారని అన్నారు. సాధారణ కార్మికునిగా ఉద్యోగంలో చేరి కార్మిక సంఘం నేతగా అనేక పోరాటాలు నిర్వహించారని వక్తలు కొనియాడారు కార్మికుల పక్షాన పని చేయడంతో పాటు యాజమాన్యంతో కూడా స్నేహపూర్వక సంబంధాలను కొనసాగించినారని వారు అభినందించారు పేద కార్మికుల కోసం బడుగు బలహీన వర్గాల కోసం యాదగిరి ఇంతకాలం పనిచేసిన సంగతిని వారు గుర్తు చేసుకున్నారు పదవీ విరమణ ప్రతి ఉద్యోగికి అత్యంత సహజమని వారన్నారు కార్మికుల పక్షాన యాదగిరి లాగా పోరాడే వ్యక్తిని ఇప్పట్లో చూడలేమని వారు పేర్కొన్నారు. యాదగిరి మంజుల దంపతులను ఈ సందర్భంగా గజమాలతో సత్కరించారు. అభినందించారు కార్మిక సంఘాల నేతలతో పాటు జోగిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, కుందారం రాజయ్య పోతేధర్ మనోహర్, లైన్స్ క్లబ్ కార్యదర్శి అంజయ్య పుత్ర రాములు, దాచేపల్లి రవీందర్, చవాన్ సురేష్, మిరియాల పీతాంబర్ మసూద్ తదితరులు పాల్గొన్నారు. నాటి ప్రధాని ఇందిరాగాంధీ చొరవతో ఓడిఎఫ్ కర్మాగారం ఏర్పాటు అయిందని తనలాంటి వేలాదిమందికి ఉద్యోగం దొరికిందని ఈ సందర్భంగా జోగన్న గారి యాదగిరి గుర్తు చేసుకున్నారు. ఓడిఎఫ్ కర్మాగారం విస్తరణ జరిగితే మరింత మందికి ఉద్యోగం దొరుకుతుందన్నారు. తనకు ఇంతకాలం సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## మధ్యాహ్న భోజన పథకం అమలులో యాదాద్రి భువనగిరి జిల్లా ముందంజ



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** మధ్యాహ్న భోజన పథకం (ప్రధాన మంత్రి పోషణ్ )అమలులో ఉత్తమ స్థానంలో ఉండి,రాష్ట్ర స్థాయి సత్కారం అందుకున్నారు యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ . 2025-26 లో మధ్యాహ్న భోజనం / పీ.ఎం.పోషణ్ యొక్క స్మార్ట్, వినూత్న మరియు సమర్థవంతమైన అమలును ప్రోత్సహించడానికి,నిన్న సాయంత్రం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యా డైరెక్టర్ కార్యాలయంలో పాఠశాల విద్యా డైరెక్టర్ మరియు రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ సమగ్ర శిక్ష ద్వారా అత్యుత్తమ కార్యకర్తలను గుర్తించి సత్కరించారు.ఇద్దరు జిల్లా విద్యా అధికారులు), ఇద్దరు మండల విద్యా అధికారులు),ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు,ముగ్గురు ప్రధానోపాధ్యాయులు,ఒక కంప్యూటర్ ఆపరేటర్ మరియు రెండు స్వయం సహాయక బృందాలను గుర్తించి సత్కరించారు.రాష్ట్ర స్థాయిలో ఈ సత్కారం పొందిన ఇద్దరు డీ.ఈ.ఓ లలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కందుల సత్యనారాయణ మొదటి వారు. వారి ప్రశంసనీయమైన పనితీరు, అంకితభావం మరియు వివిధ స్థాయిలలో పథకం యొక్క ప్రభావవంతమైన అమలుకు గుర్తింపుగా ఈ సత్కారం అందుకున్నారు.

ఈ గుర్తింపు,చొరవ క్షేత్ర స్థాయి అధికారులు మరియు సిబ్బందిని ప్రోత్సహించడం, జవాబుదారీతనం మరియు శ్రేష్ఠతను ప్రోత్సహించడం కోసం ఉద్దేశించబడింది.ఈ గుర్తింపు రాష్ట్రవ్యాప్తంగా పాఠశాల పిల్లలకు పోషకాహార మద్దతును సమర్థవంతంగా అందించడంలో మరింత బలోపేతం చేయడంలో

ఉపయోగపడుతుందని డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ డా.నవీన్ నికోలస్ అన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్(సర్వీసెస్ ) ఎం.మదన్మోహన్, అడిషనల్ డైరెక్టర్ ఉషారాణి పాల్గొని అభినందించారు.

## పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించిన డీజీపీ





**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరమ్మతులు చేసి అభివృద్ధి చేసిన పోలీస్ అతిథి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి . శివధర్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఆదివారం హన్మకొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న డిజిపి వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పుష్పాగుచ్ఛాలను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిజిపి అనంతరం పునరుద్ధరించిన ఆధునిక సదుపాయాలతో రూపొందించిన పోలీస్ అతిథి గృహాన్ని ప్రారంభించారు.

పోలీస్ శాఖ అధికారుల, అతిథుల వసతి సౌకర్యాలను మెరుగుపరచే దిశగా ఈ అతిథి గృహం పునర్నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో రూపొందించిన ఈ అతిథి గృహం భవిష్యత్‌లో శాఖకు మరింత ఉపయోగకరంగా ఉండనుందని డిజిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన డీసీపీలు అంకిత్ కుమార్, కవిత, శుభం నాగ్, అదనపు డీసీపీ లు రవి, శ్రీనివాస్, సురేష్ కుమార్, తో పాటు ఏసీపీలు ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులపై కాంగ్రెస్ ప్రభుత్వం

# చిత్తశుద్ధితో ఉంది..

**తంగెళ్ల పద్మ పదవీ విరమణ సభలో ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి**

**సూర్యాపేట జిల్లా కేంద్రంలో పీఆర్టీయు భవన స్థల కేటాయింపుకు కృషి చేస్తా**

**ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగులపై ఎంతో చిత్తశుద్ధితో ఉందని,వారి ప్రతి సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతుందని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు శ్రీపాల్ రెడ్డి వెల్లడించారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు(ఎస్)మండలం అయ్యవారి కుంట తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు పని చేసి పదవీ విరమణ పొందిన తంగేళ్ళ పద్మ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సూర్యాపేట జిల్లాలో అత్యధిక



మంది ఉపాధ్యాయులు ఎంతో అంకిత భావంతో తన వృత్తిలో రాణిస్తున్నారని అన్నారు.వారంతా కాంగ్రెస్ అభిమానులుగా ఉన్నారని తాను భావిస్తున్నట్లు చెప్పారు.ఇటీవల జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపులో వారంతా భాగస్వాములు అయ్యారనే తలంపుతో తాను ఉన్నట్లు పేర్కొన్నారు.ఎంతో మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన వారి వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తూ వారికి రావాల్సిన అన్ని రకాల బకాయిలు,సదుపాయాలను కల్పించే పనిలో ఉన్నట్లు వెల్లడించారు.అనంతరం ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న ఉపాధ్యాయులకు ఎంతో నైపుణ్యం ఉంటుందని తెలిపారు.అందుకోసం వారంతా ఒకేచోట కలిసేలా తానూ ఉన్నతాధికారులతో మాట్లాడి సూర్యాపేట జిల్లా కేంద్రంలో పిఆర్టియు భవనం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని చెప్పారు.గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దున తంగేళ్ల పద్మ నేడు పదవీ విరమణ పొందడం అభినందనీయమన్నారు.తాను పని చేసిన ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉత్తమ విద్య అందించేందుకు ఆమె విశేష కృషి చేశారని గుర్తు చేశారు.ఆమె బావి జీవితం సుఖ సంతోషాలు,మంచి ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు తంగెళ్ల పద్మ రమేష్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఆత్మకూరు(ఎస్) మండల పిఆర్టియు సంఘ అధ్యక్షులు వాసుదేవ రెడ్డి,కార్యదర్శి నంద్యాల చౌదర్ రెడ్డి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొటిశెట్టి నివేదిత లక్షాది, పిఆర్టియు సంఘ జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, కార్యదర్శి తీగల నరేష్,పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాద్యులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఆదివారం బల్దియా పరిధి 11 వ డివిజన్ లో మునిసిపల్ సాధారణ నిధులు కోటి రూపాయల వ్యయం తో మత్వాడ ఈద్గా పునరుద్దరణ పనులకు నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి లతో కలసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చహాత్ బాజ్ పాయి, స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు

అనంతరం ఎంజిఎం జంక్షన్ వద్ద 35 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించిన శిశు సంరక్షణ ప్రతిమను, 40 వ డివిజన్ లో స్టాంప్ డ్యూటీ నిధులు కోటి 40 లక్షల రూపాయల వ్యయం తో నిర్మించనున్న సిసి రోడ్డు, ఉర్స్ స్మశాన వాటిక, అసంపూర్తిగా ఉన్న గౌడ సంఘం, మైనార్టీ కమ్యూనిటీ హాల్ పనులకు, నగర మేయర్,జిల్లా కలెక్టర్ తో కలసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్థానిక కార్పొరేటర్ మారుపల్ల రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నాట్యం ప్రతీక.

**భారత కళా రంగం నాట్య భంగిమల పట్ల విద్యార్థులకు అవగాహన**

**మోహిని అట్టం జాతీయ కళాకారిణి డాక్టర్ కళా మండలం రచితా రవి**



**నడిగూడెం, అక్షిత న్యూస్ :** కే జి బి వి ఉన్నత పాఠశాలలో ఆదివారం తెలంగాణ విద్యా మంత్రిత్వ శాఖ సమగ్ర శిక్ష అభియాన్ సారధ్యంలో స్టిక్ మేకే సంస్థ వారిచే కళా రంగం నాట్య భంగిమల ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్పీక్ మేకే కోదాడ నియోజకవర్గం కోఆర్డినేటర్ సలీం షరీఫ్ పాల్గొని,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కళా రంగం ప్రతీక, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అభిరుచి కలవారు నాట్య రంగాన్ని ఎంచుకొని ముందుకు కొనసాగాలని మోహిని అట్టం జాతీయ కళాకారిణి , డాక్టర్ కళా మండలం రచితా రవి కోరినారు.జాతీయ కళాకారిణి, కేరళ సాంప్రదాయ నృత్యం మోహిని అట్టం కళారూపాన్ని ప్రదర్శించి, నాట్య భంగిమలను విద్యార్థుల చేత చేయించారు, కళా రంగం నాట్య నృత్య భంగిమల ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి సునీత, చిత్రపు నీలా లోహిత్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మరోసారి ప్రజాబంధువుగా

# మానవత్వాన్ని చాటుకున్న పల్లా కిరణ్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** పీడిత ప్రజల నాయకులు పేదల పక్షపాతి పల్లా జాన్ రాములు కుమారుడు ప్రముఖ సమాజ సేవకులు యువ నాయకులు పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం రక్తదాన శిబిరానికి భారీ స్పందన తో విజయవంతమైంది.

ఖమ్మం ప్రముఖ మిషన్ హాస్పిటల్ ప్రాంగణం లో పల్లా కిరణ్ చే నిర్వహించబడిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరము రక్తదాన శిబిరం భారీగా విజయవంతమైంది.

ఈ శిబిరానికి సుమారు 1000 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్న పేద మధ్య తరగతి ప్రజలు పాల్గొని నిపుణులైన డాక్టర్ల తో వైద్యం చేయించుకున్నారు. వీరికి ఉచితంగా కంటికి సంబంధించిన మందులు మరియు కళ్ళజోళ్ళు పల్లా కిరణ్ ఉచితంగా అందజేశారు.పల్లా కిరణ్ పిలుపుతో



పెద్దఎత్తున దాతలు రక్తదానం చేశారు.ఈ రక్తదాన శిబిరం లో దాతలు ఇచ్చిన రక్త యూనిట్స్ ని సేకరించి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా పల్లా కిరణ్ గవర్నమెంట్ హాస్పిటల్ కి అందజేశారు.

ఈ మెగా కంటి వైద్య శిబిరానికి వాసన్ ఐ కేర్ నుంచి నిపుణులైన వైద్యులు సిబ్బంది వారి సేవలను అందించారు.

ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించుట కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ ప్రైవేటు టీచర్స్ పేదలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం నీరు నిత్యవసర సరుకులు మరియు బట్టలు పంపిణి ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు వికలాంగులకు మహిళలకు అనాధ బాలబాలికలకు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం సంతోషంగా ఉన్నదని వ్యక్తం చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## నూతన వధూవరులని ఆశీర్వధించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా కి చెందిన బానోత్ సత్యనారాయణ - ప్రమీల దంపతుల కుమారుడు పృథ్వీరాజ్- దివ్య ల వివాహ రిసెప్షన్ కే బిఅర్కే నగర్ లోని వంశీ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు పాల్గొని నూతన వధూవరులు ఇద్దరినీ ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దంపతులు.

## విద్యార్థుల సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి



**మందమర్రి రూరల్, అక్షిత న్యూస్:** సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం, సంక్షేమం, విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యవతి తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బాలుర సమీకృత వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో ఆదివారం వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడి భోజన సరఫరా, త్రాగునీరు, వసతి, వంటశాల ఏర్పాట్లను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మాట్లాడుతూ వసతి గృహంపై వెలువడిన వార్తల నేపథ్యంలో వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించడం జరిగిందని, హాస్టల్ స్థాయిలో పర్యవేక్షణ, సమన్వయంలో తాత్కాలిక లోపం కారణంగా భోజన సరఫరా, కొంతమంది ప్రాథమిక సౌకర్యాలలో అంతరాయం ఏర్పడినట్లు గమనించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తక్షణమే సరిదిద్దే చర్యలు చేపట్టడం జరిగిందని, విద్యార్థులకు నిరంతర భోజన సరఫరా, శుద్ధమైన త్రాగునీరు, వసతి, వంటశాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం వసతి గృహంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారి, సిబ్బందిని కఠినంగా హెచ్చరించడం జరిగిందని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే బాధ్యులపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రోజు జరిగిన సంఘటనకు బాధ్యులైన వారిపై శాఖ పరమైన చర్యలు

# 14 ఏళ్లుగా గెస్ట్ హౌస్‌లోనే..

### అధికారిక భవనానికి నోచుకోని తహశీల్దార్ కార్యాలయం



**మక్తల్, అక్షిత ప్రతినిధి :** మక్తల్ నియోజకవర్గ పరిధిలోని కృష్ణ మండల కేంద్రంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి స్వంత భవనం ఉండాలని ప్రభుత్వం చెబుతోంది.కానీ మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల తహశీల్దార్ కార్యాలయం దాదాపు 14 సంవత్సరాలుగా స్వంత భవనం లేక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లోనే కొనసాగుతోంది. తహశీల్దార్ భవన నిర్మాణం కోసం గ్రామస్తులు ఉచితంగా 20 గుంటల భూమిని ఇచ్చారు. భవన నిర్మాణం కోసం స్థానిక మండల పరిధిలోని కృష్ణ ప్రాంత ప్రపోజల్ పంపినా నేటికి కార్యరూపం దాల్చక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంలా తయారైంది. రాష్ట్రంలో కరువు వెనుకబడిన మహబూబ్ నగర్ జిల్లా పాలకుల అధికారుల నిర్లక్ష్యానికి గురై మక్తల్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదనడానికి నిదర్శనం, నాటి నిజాం నవాబ్ హైదరాబాద్ నుంచి తన పాలనలో ఉన్న కర్ణాటకకు వెళ్లేదారిలో కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరేందుకు గ్రామ సరిహద్దులో విశ్రాంతి భవనాన్ని నిర్మించుకున్నారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికారులు దానిని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ గా మార్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ని తహశీల్దార్ కార్యాలయంగా మార్చేసింది. తెలంగాణ ప్రభుత్వం మండలంలో కీలకమైన ఆదేశాలు జారీ చేసే తహశీల్దార్ కార్యాలయం దాదాపు 14 సంవత్సరాలుగా గెస్ట్ హౌస్ లోనే కొనసాగిస్తున్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలు నిర్మించుకుంటున్న కీలక భూమిక పోషించే తహశీల్దార్ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో అధికారులకు పాలక ప్రభుత్వానికి సొంత భవనం ఉండాలనే ధ్యాస లేకపోవడం విచిత్రం అనే చెప్పాలి. దాదాపు తహశీల్దార్ కార్యాలయం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ కొనసాగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన పరంగా ప్రజలకు మరింత చేరువ కావాలని రాష్ట్రంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసేందుకు రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటులో భాగంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విస్తీర్ణంలో విశాలంగా ఉన్న మాగనూరు మండలాన్ని విభజించి కృష్ణ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేశారు.ఈ ప్రాంత ప్రజలు మండలం అయిందని ఎంతో సంతోషపడ్డారు. ఒక సంస్థకు చెందిన ఎకరా స్థలంలో మండల ఎంపీపీ, తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణాల కోసం అర ఎకరం కేటాయించారు.బీఆర్ఎస్ ఎంపీపీ మండల కార్యాలయాన్ని నిర్మించగా తహశీల్దార్ కార్యాలయం గురించి పట్టించుకునే నాథుడు లేకపోవడంతో నేటికి తహశీల్దార్ కార్యాలయం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో కొనసాగుతోంది. నియోజవకర్గంలో కొత్తగా ఏర్పడిన కృష్ణ తహశీల్దార్ కార్యాలయం భవనం లేకుండా ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో కొనసాగుతోంది. 2014లో కృష్ణ మండలం ఏర్పడగా ప్రభుత్వ కార్యాలయం కోసం సర్వే నెంబర్ 323లో ఎకరం భూమిలో 20 గుంటల భూమిని మండల పరిషత్ కార్యాలయానికి కేటాయించగా పరిషత్ కార్యాలయం నిర్మాణం కోసం ప్రబోజల్ పంపించారు.నాటి పాలకులు అధికారుల చొరవ లేకపోవడంతో ప్రపోజల్ కాగితాలకే పరిమితమయ్యాయి.ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి సొంత బిల్డింగ్ లు ఉండాలని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ చూపి కృష్ణ తహసీల్దార్ కార్యాలయం నిర్మించుకోవడానికి స్వంత భవనం ఉండేలా చూడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## భైంసా బుద్ధ విహార్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో

# ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

### బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం వల్లే బడుగు వర్గాలకు ప్రాతినిధ్యం

### చైర్మన్ తుమ్మల దత్తాత్రి



**నిర్మల్ జిల్లా/భైంసా, మార్చి 1( అక్షిత బ్యూరో):** భైంసా పట్టణంలోని బుద్ధ విహార్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల ఎన్నికైన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు వార్డు సభ్యులకు ఘన సన్మాన సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి, వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బేగ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే ఈరోజు బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ హక్కులు లభించి, భైంసా మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా ప్రతినిధులు గెలుపొందారని తెలిపారు. బాబాసాహెబ్ చేసిన త్యాగాలు, దేశానికి అందించిన న్యాయవ్యవస్థను ఎప్పటికీ మరవకూడదని పిలుపునిచ్చారు. భైంసా పట్టణంలోని ఎస్సీ సమాజానికి ఏ అవసరం ఉన్నా తనకు నేరుగా తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. విద్య, ఉపాధి మరియు సామాజిక అభివృద్ధి విషయంలో న్యాయపూర్వకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ మీర్జా ఇద్రిస్ బేగ్ మాట్లాడుతూ బుద్ధ విహార్ కమిటీ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. గౌతమ బుద్ధుడు బోధించిన ధర్మం, సమానత్వం మరియు శాంతి మార్గాన్ని అనుసరించాలని సూచించారు. అలాగే బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శమని పేర్కొన్నారు. మన సమాజ అభివృద్ధికి ఆయన చూపిన దారినే అనుసరించాలని పిలుపునిచ్చారు.

భైంసా పట్టణంలోని బుద్ధ విహార్ గుట్ట చుట్టూ బౌండరీ వాల్ నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదన పంపిస్తామని వైస్ చైర్మన్ హామీ ఇచ్చారు. గుట్టపై ఉన్న గౌతమ బుద్ధుడి విగ్రహా అభివృద్ధికి కూడా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.కార్యక్రమం ముగింపులో బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సభలో కమిటీ నాయకులు, ప్రజలు మరియు బుద్ధ సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసి కోసం అట్రాసిటీ చట్టం తేవాలి



**కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ సబ్ ప్లాన్‌ని తక్షణమే అమలు చేయాలి**

**సూర్యాపేటలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే బీసీల మహాధర్నాకు బీసీలు తరలి రావాలి**

**టీఆర్పి రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ పిలుపు**

సూర్యాపేట , అక్షిత ప్రతినిధి : బీసీ వర్గాల ఐక్యతే అభివృద్ధికి పునాదని,బీసీలకు రావాల్సిన వాటాను దక్కించుకోవాలంటే బీసీ లకు సబ్ ప్లాన్ ని ఏర్పాటు చేయాలని,ఇదంతా బీసీలు సంఘటితంగా పోరాటం చేస్తేనే సాధ్యమౌతుందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అభిప్రాయ పడ్డారు. ఖమ్మం జిల్లాలో భూధాన్ భూములపై ఇండ్ల నిర్మాణం చేశారంటూ ప్రభుత్వం నిర్వాసితుల ఇండ్లను కూల్చి వేయడంతో అక్కడ బాధితులను పరామర్శించేందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ తో కలిసి ఇండ్లు నేలమట్టమైన ప్రాంతాన్ని పరిశీలించి బాధితులకు భరోసా కల్పించారు. తిరుగు ప్రయాణంలో శనివార రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు. ఇటీవల బీసీ వర్గాలపై భౌతిక దాడులు జరుగుతున్నాయని చివరకు పసిబిడ్డల ప్రాణాలు సైతం అగకుల అహంకారానికి బలైపోతున్నాయని,ఇందుకు బీసీలను భయభ్రాంతులను గురిచేస్తూ దమనకాండ సాగిస్తున్నారని మండి పడ్డారు. దీనిపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా బీసీ లకు అట్రాసిటీ చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డలపై దాడులు దిగితే చూస్తూ ఊరుకోబోమని, అధికార కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలలో బీసీలపై మరిన్ని దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలను బొంద పెడితే తప్ప బీసీలకు న్యాయం జరగదన్నారు. ఇలాంటి దాడులకు దిగితే రాష్ట్రంలో బీసీలంతా ఏకమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో రాజకీయంగా బీసీలకు దక్కాల్సిన వాటాను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిన పరిస్థితి కల్పించామని అన్నారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 60 మున్సిపాలిటీ పీఠాలను బిసి బిడ్డలు దక్కించుకున్నారని, బీసీలలో అన్ని కులాలు ఐక్యత పోరాడితే మరింతగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామని మల్లన్న ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బీసీల ఐక్య కార్యాచరణ వేదిక నాయకులు దేగల జనార్ధన్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్,రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు, సైదులు మంజుల,చాంద్ పాషా, శేఖర్,వెంకట్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు ఇందిరా పార్క్ వద్ద బీసీల మహాధర్నా....**

బీసీలపై జరుగుతున్న బౌతిక దాడులు, అవమానీయ సంఘటనలకు చరమగీతం పడాలని,అందుకోసం బీసీలకు ఓ ప్రత్యేకమైన అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి వట్టే జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు సబ్ ప్లాన్ తీసుకు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 2న (నేడు) హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఉదయం 11 గంటలకు తలపెట్టబోయే మహాధర్నాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామి భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులకు లివేద ఆశీర్వచనం

**ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు**



యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ : కమలములచేలి నూతనంగా ఎన్నుకోబడిన మంచికి మారుపేరు స్నేహశీలి ఆపదలో ఆదుకునే లిభువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మరియు వైస్ చైర్మన్ పొత్తంశెట్టి మంజుల వెంకటేశ్వర్లులి మిగతా 33 మంది కౌన్సిలర్లకు వేద ఆశీర్వచనము మేమంటో శాలువా దండతో సన్మాన కార్యక్రమం చేసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాక చైర్మన్ అయితా రాములు అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు కార్యదర్శి దిండిసత్యం ట్రెజరర్ శ్యాంసుందర్ ఘటాని ప్రోగ్రాం చైర్మన్ గాదె శ్రీనివాస్ కో చైర్మన్ పోకల సోమన్న ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల రాములు మాజీ చైర్మన్లు మంచాల ప్రభాకర్ బెల్లిదే వెంకటేష్ మరియు పసుపునూరి నాగభూషణం మంచాల రిషికేష్ చామ రవీందర్ మంచుకొండ వినోద్ చింతా రవి రావుల శ్రీధర్ సుధాకర్ గౌడ్ మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పనిచేసే చోటే మహిళలకు భద్రత కల్పించాలి

**ఐద్వా సభ్యత్వాలు ముమ్మరం**



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : భారత ప్రజా తంత్ర సమాఖ్య (ఐద్వా) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడలో ఆదివారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సీతారాంపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలబోయిన వరలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మిర్యాలగూడ టూ టౌన్ కార్యదర్శి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నప్పటికీ మహిళలను రెండో తరగతి పౌరురాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నారని మహిళలకు పని చేసే చోట భద్రత కల్పించాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఒన్ టౌన్ అధ్యక్షులు కొంపెల్లి కౌసల్య ఐద్వా నాయకులు గార్లపాటి దీప, మమత, భారతమ్మ పాల్గొన్నారు.

# "మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**ముధోల్‌లో ఐక్యత సందేశం...**

**సమాజ అభివృద్ధికి కలిసి పనిచేద్దాం**



నిర్మల్ జిల్లా అక్షిత బ్యూరో: ముధోల్ నియోజకవర్గం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్నూరుకాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీలకు చెందిన ఛైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. సన్మానితులలో నిర్మల్ మున్సిపల్ ఛైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, భైంసా మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల దత్తు, ధర్మాబాద్ (కొండల్వాడీ) మున్సిపల్ ఛైర్మన్ కోట్లవార్ గజానంద్, నిజామాబాద్ కార్పొరేటర్ బొబ్బిలి వేణుగోపాల్‌తో పాటు పలువురు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

**ఐక్యతే మన బలం -- రోళ్ళ రమేశ్**

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు రోళ్ళ రమేశ్ మాట్లాడుతూ, సమాజం ఐక్యంగా ఉంటేనే రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మరింత పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ కార్యవర్గం ఐక్యత కోసం కృషి చేస్తోందని, పిలుపునిచ్చిన వెంటనే హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామాల పెద్దలు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

**సమాజ సేవే లక్ష్యం -- తుమ్మల దత్తు**

ఈ సందర్భంగా భైంసా మున్సిపల్ ఛైర్మన్ తుమ్మల దత్తు మాట్లాడుతూ, "ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం నా ప్రధాన బాధ్యత. మున్సిపల్ అభివృద్ధి పనులతో పాటు సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తాను" అని తెలిపారు.

యువత రాజకీయాలు, సామాజిక సేవలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిస్తూ, "ఐక్యతతో ఉంటే మన సమాజం మరింత బలపడుతుంది" అన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారం తమ ప్రాధాన్యతలని స్పష్టం చేశారు.

"ఇలాంటి సన్మానాలు మరింత బాధ్యతను గుర్తు చేస్తాయి. మున్నూరుకాపు సంఘానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ముధోల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుంది" అని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తాలూకా సంఘం కార్యదర్శి గాలి రవి కుమార్, కోశాధికారి సిద్ధం వార్ వివేకానంద, ముఖ్య సలహాదారు పిప్పెర కృష్ణ, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల సంఘాల అధ్యక్షులు, గ్రామాల పెద్దలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యమకారులను గుర్తించడానికి చట్టబద్ధత కలిగిన కమిటీని వేయాలి



వలిగొండ/ అక్షిత న్యూస్: రాష్ట్ర సాధన కోసం పోరాటలు చెసిన ఉద్యమకారులను గుర్తించడానికి చట్టబద్ధత కలిగిన కమిటీ వేయాలని రాజకీయాలకు ఎలాంటి తావు లేకుండా ఉండాలని లేనియెడల ఉద్యమకారులు నష్టపోయే ప్రమాదం ఉన్నదని మలిదశ ఉద్యమకారుడు టియు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ప్రభుత్వం సబ్ కమిటీతో పాటు జుడిషియల్ చట్టబద్ధత కలిగిన కమిటీ వల్లనే నిజమైన నికార్సైన ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందన్నారు లేకుంటే ఉద్యమకారులు నష్టపోయి ఎలాంటి ఉద్యమంతో సంబంధంలేని వారికి లాభం చేరే అవకాశాలు ఉన్నందున అలాంటి వాటికి చోటు ఇవ్వొద్దని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహా నగరాలకు దీటుగా పేటలో శ్రీహర్ష మార్బుల్ షోరూం ప్రారంభం



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లాలో గృహ నిర్మాణదారులు చేసే అభిరుచి మేరకు మహా నగరాలకు దీటుగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో హర్ష టైల్స్ అండ్ మార్బుల్ అధునాతనంగా ప్రారంభించు కోవడం హర్షనీయమని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహర్ష టైల్స్ అండ్ మార్బుల్స్ షోరూంను వారు ప్రారంభించి మాట్లాడారు.సూర్యాపేట జిల్లా వాసులు గతంలో ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఇటువంటి టైల్స్,మార్బుల్ లను తెచ్చుకునే వారని తెలిపారు.సుమారు 300 రకాలతో టైల్స్ ని సామాన్య,మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన ధరలకు అందుబాటులో ఉండేలా షోరూంను ప్రారంభించినట్లు తెలిపారు.అనంతరం షాపు నిర్వాహకులకు మాట్లాడుతూ ఒక స్వేర్ ఫీట్ కి రూ. 33 నుండి రూ.133 వరకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.మాకు హైదరాబాద్ లోని నాగోల్ కేంద్రంలో అతి పెద్ద షోరూం ఉండడంతో సూర్యాపేటలో కూడా ఉండాలని ఆలోచనతో ప్రజలకు రవాణాలో ఇబ్బంది కలగకుండా ఇక్కడే మరో షోరూం గోదాం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇది జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.అతిపెద్ద విస్తీర్ణంలో అందరి అభిరుచి మేరకు శ్రీహర్ష టైల్స్,మార్బుల్ షోరూం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాపు నిర్వాహకులు చింతారెడ్డి శేఖర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,చౌదరి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ,స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సైన్స్ దోహదపడుతుంది ప్రిన్సిపల్ షో రెడ్డి





**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో నేషనల్ సైన్స్ ఎక్స్ షో కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే పురస్కరించుకొని నేషనల్ సైన్స్ ఎక్స్ షో కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత సంతరించుకునే తరహాలో ఆకట్టుకున్నాయి . సైన్స్ అనేది రేపటి గురించి మాత్రమే కాదని అద్భుతమైన ప్రాజెక్టులను రూపొందించి తమ ప్రతిభను చాటారని ఆయన సందర్భంగా విద్యార్థులను అభినందించారు అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీధర్, ఏజీఎం వీర రహమాన్,, కోఆర్డినేటర్ అలీ,,డి ఎన్ శేఖర్ తో పాటు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గాదె పోరాట స్ఫూర్తి అనుసరణీయం

**గాదె శ్రీనివాసరెడ్డి త్యాగం మార్గదర్శనీయం**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటమే మార్గమని ఆదర్శంగా నిలిచిన వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి సభ్యులు, ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం శ్రీనివాస్ రెడ్డి 44వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జరిగిన సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎర్రజెండాలతో ర్యాలీని శ్రీనివాస్ రెడ్డి స్తూపం వరకు నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు భూమి పంచాలనే న్యాయమైన డిమాండ్‌తో జరిగిన భూ పోరాటాల్లో భూస్వామ్య కాంగ్రెస్ గుండాల చేతిలో ప్రాణత్యాగం చేసిన గాదే శ్రీనివాసరెడ్డి త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ, ఆయన చూపిన పోరాట మార్గంలో ముందుకు సాగాలన్నారు.

భూమి హక్కులు, కార్మిక, రైతుల హక్కుల సంక్షేమం కోసం సాగిన ఉద్యమాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని అటువంటి పోరాట స్ఫూర్తి మార్గాన్ని మనకు చూపించిన గాదే శీనన్న నేటి యువతరానికి ఆదర్శమని తెలిపారు .

మిర్యాలగూడలో సిపిఎం నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించి సంఘటిత శక్తిగా నిలవాలన్నారు.

ఇదే సమయంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న పాలకవర్గాలపై రాజీలేని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం నిర్వహించాలన్నారు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదవారు నివసిస్తున్న ఇండ్లపై, భూములపై అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేస్తున్న దాడుల వంటి సమస్యలపై ప్రజలను చైతన్యపరచి, విస్తృత ఐక్యతతో ఉద్యమాలను చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.

గాదే శ్రీనివాసరెడ్డి త్యాగాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వర్గ పోరాటాలను, సామాజిక న్యాయం సాధన కోసం ముందుకు సాగాలన్నారు.

కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేషన్న, గాదె శీనన్న సహ చారిని సిపిఎం సీనియర్ నాయకురాలు గాదే పద్మమ్మ వారి కుమారుడు గాదె ప్రభాకర్ రెడ్డి, సిపిఎం ఒన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు మల్లు గౌతంరెడ్డి, భావండ్ల పాండు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమడాల పరశురాములు, రొండి శ్రీను, చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, నాయకులు పిల్లుట్ల సైదులు, పాదురి గోవర్ధన, కన్నకంటి రామకృష్ణ, కందుకూరి రమేష్ బాబు, కోడిరెక్క మల్లయ్య, వీరాచారి, పాల్వాయి రాంరెడ్డి, కరీం, దేశిరామ్, సైదా నాయక్, జగన్, క్రాంతి, వస్కుల సూర్యం, కరీమున్నిసా పాల్గొన్నారు.

## పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**విస్ డమ్ స్కూల్ వీడ్కోలు సభలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**






**నర్సంపేట, అక్షిత ప్రతిని:** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని, పాఠశాలకు, నర్సంపేట పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్ ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని విస్ డమ్ హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని (ఫేర్‌వెల్ డే) నిర్వహించారు. పాఠశాల చైర్మన్లు జాంగిర్, జావిద్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, బావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఆకాంక్షించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు పొందాలన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బత్తిని రాజేందర్, మాదాసి రవి, బీరం భరత్ రెడ్డి, సలావుద్దీన్ అయూబ్ ఖాన్, ములుకల వినోద-సాంబయ్య, వేముల సంధ్య-సాంబయ్యగౌడ్, భాణాల ప్రసన్న-శ్రీనివాస్, వేల్పుల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో జయ సృష్టిని ప్రసాదించడం హర్షణీయం

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**





**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్రీయ నైపుణ్యాన్ని,సృజనాత్మకతను వెలికితీసేలా సైన్స్ ఫెయిర్ ప్రదర్శన శాలలు ఎంతో ఉపయోగ పడుతాయని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జయ సృష్టి 2026 పేరుతో జయ పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనశాలకి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు భౌతిక, రసాయన, జీవ,సాంఘీక శాస్త్రాల్లోని తమ పాఠ్య పుస్తకాల్లోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో ప్రదర్శించడం అభినందనీయం అన్నారు.ఈ సందర్భంగా కొందరు విద్యార్థులు మెడికల్ క్యాంపు నిర్వహించగా వారి తల్లితండ్రులు వారి వద్దే పరీక్షలు చేయించుకొని మురిసి పోయారు.ఈ ప్రదర్శన శాలలో సంస్కృతి, సాంప్రదాయాలు తెలిపే బొమ్మల కొలువు,డెవిల్ హౌస్,హైడ్రాలిక్ మిషన్,పీఎస్ఎల్వి - 33,37 నమూనాలు, నానో ట్యూబ్, సోలార్ ఎనర్జీ,యుద్ధ ట్యాంక్, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయర్స్,ఫుడ్ కోర్ట్ తదితర ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్,డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.